# క్రైస్తవులు ఎలా తెలిసికొనగలరు

## How Christians Can Know

## ఉపోద్ఘాతము

క్రిందివ్వబడిన లేఖనముల జాబితా మూడవ భాగము ఉపోద్ఘాతము నందలి మూడవ విషయము నుండి గ్రహించబడినది. "శీఘ్ర సూచన" కొరకు ఇది జత చేయబడినది.

**సంగ్రహణ:** "ఎరుగు" అను మాట ginosko అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. క్రింది లేఖనములో దీనిని మనం చూడవచ్చును. "వాస్తవమును చేయు" అను భావములో అది వాడబడినది. వ్యక్తి యొక్క ఇంగిత జ్ఞానమునకు, ఒక వస్తువును ఎరిగియుండుటకు మధ్య సంబంధమును అది సూచించుచున్నది.

2:3 "మరియు మనమాయన ఆజ్ఞనలను గైకొనిన యెడల దీనివలననే ఆయ నను ఎరిగి (ginoskomen)యున్నామని తెలిసికొందుము (eginosko- men).

2:5, 6 "ఆయన యందు నిలిచియున్నవాడనని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచు కొనెనో అలాగే తానును నడుచుకొన బద్ధుడైయున్నాడు. మనమాయనయందున్నామని దీనివలన **తెలిసి**కొనుచున్నాము(ginoskomen)"

క్రింది లేఖనములలో oida అను గ్రీకు మాట "ఎరుగు/ తెలిసికొను"గాతర్జుమా చేయ బడినది. ఉపయోగమును బట్టి ఉపసర్గము (prefix), అంత్య ప్రత్యయము (suffix)లు మారుతూ ఉంటాయి. అనగా "గ్రహించియున్న, తెలిసికొను." ఆ విధము గా, oida, అనగా ఈ వేదాంతము ఇంతకుముందే గ్రహీతల దృక్పథమును ప్రభా వితము చేసియున్నది. ఈ సందర్భములో దృక్పథము ఇవ్వబడిన పరిస్థితిని గ్రహించు టకు లేక వ్యాఖ్యానించుటకు మనము ఒక మాదిరిని ఉపయో గించుటని అర్థము. "మీకు తెలుసు" (oida) అని యోహాను ఉపయోగించిన చోట ఆ ఆలోచనలో అతడు వేదాంతము మరియు నీతిని తెలిపాడు. జీవితాన్ని చూచి అర్థము చేసికొని, వివరించు టకు ఇంతకముందే కొందరు సంఘ సభ్యుల యొక్క "దారిపటము"ను అది రూపొందించినది. "ginosko" నుండి తర్జుమా చేయబడిన "ఎరుగు/తెలిసికొను" అను మాట అతడు ఎక్కడ వాడినడో ఆ ఆలోచనలో యోహాను తెలిపిన ఇతర వేదాంతములు మరియు నైతికతలు తెలిసి కొనుట కొరకు, అదే వేదాంతము, నైతికత వారి విలువ పద్ధతి అయినది.

2:21. "మీరు సత్య మెరుగని వారైనందున నేను వ్రాయలేదుగాని, మీరు దానిని ఎరిగియు న్నందునను, ఏ అబద్ధమును సత్యసంబంధమైనది కాదని ఎరిగియున్నందునను మీకు వ్రాయుచున్నాను."

2:29. "ఆయన నీతిమంతుడని **మీరెరిగి**యున్నయెడల నీతిని జరిగించు ప్రతి వాడును ఆయన మూలముగా పుట్టియున్నాడని యెరుగుదురు."

3:2. "ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయనయున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము."

3:5. "పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని మీకు తెలియును."

3:14. "మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములో నుండి జీవములోనికి దాటియున్నామని యెరుగుదుము."

3:15. "ఏ నరహంతకునియందును నిత్యజీవముండదని మీరెరుగుదురు."

క్రింది లేఖనములలో "ginosko" నుండి తర్జుమా చేయబడిన ఎరుగుట/తెలిసికొనుట.

3:16. "ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీనివలనప్రేమ ఎట్టిదని **తెలిసికొనుచున్నాము.**"

3:19. "ఇందువలన మనము సత్యసంబంధులమని ఎరుగుదుము."

3:24. "ఆయన మనయందు నిలిచియున్నాడని ఆయన మనకనుగ్రహించిన ఆత్మ మూలముగా తెలిసికొనుచున్నాము."

4:2. "దీనిని బట్టియే దేవుని ఆత్మను మీరెగుదురు" (ginoskete).

4:6. "మనము దేవుని సంబంధులము, దేవుని ఎరిగియున్నవాడు మనమాట వినును, దేవుని సంబంధి కానివాడు మన మాట వినడు. ఇందువలన మనము సత్య స్వరూపమైన ఆత్మ ఏదో, భ్రమపరచు ఆత్మ ఏదో తెలిసికొనుచున్నాము" (ginosko men).

4:13. "దీనివలన మనము ఆయనయందు నిలిచియున్నామనియు ఆయన మనయందు నిలిచియున్నాడనియు తెలిసికొనుచున్నాము."

4:16. "మన యెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగినవారమై దానిని నమ్ముకొని యున్నాము."

5:2. "మనము దేవుని ప్రేమించుచూ ఆయన ఆజ్ఞనలను నేరవేర్చువారమైతిమా దేవుని పిల్లలను ప్రేమించుచున్నామని దానివలననే యెరుగు దుము."

క్రింది లేఖనములలోఎరుగుట oida నుండి తర్జుమా చేయబడినది.

5:13. "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలిసికొనునట్లు..."

5:15. "మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మన మెరిగినయెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదుము."

5:18. "దేవుని మూలముగా పుట్టియున్నావాడెవడును పాపము చేయడని ఎరుగుదుము."

5:19. "మనము దేవుని సంబంధులమనియు, లోకమంతయు దుష్టుని యందున్నదనియు ఎరుగుదుము."

5:20. "మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని (ginoskomen) దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమనుగ్రహించియున్నాడని ఎరుగుదుము" (oida). (dianoia అనగా లోతైన ఆలోచన, లేక ఇష్టము ఒకని మనస్సు యొక్క అభ్యాసము, తెలివి, ఊహ).

**సంగ్రహణ ముగింపు.**

గత పాఠములో యోహాను వాడిన గ్రీకు మాట "oida" ఉన్న లేఖనముల జాబితా నుండి కొంత భాగమును మనము ధ్యానించియున్నాము. గ్రహీతలు ఈ విష యములను ఇంతకు ముందే ఎరిగియున్నారు. క్రైస్తవులు ఇంతకు ముందే ఏమి ఎరిగియున్నారో (oida) దానిని బట్టి, ఈ పాఠములో క్రైస్తవులు తెలిసికొనగల (ginosko) ఆత్మీయ ఎదుగుదల లక్షణములను ధ్యానించుదము. రెండు పాఠముల యొక్క గురి "పరిశుద్ధాత్మ పరిశుద్ధపరచు క్రియ"ను క్రైస్తవులు తెలిసికొనునట్లు సహాయపడుట (2 థెస్స. 2:13). ఈ పాఠము రెండవ పాఠము "జీవవాక్యము;" మూడవ పాఠము "వెలుగులో నడచుట; నాలుగవ పాఠము "పరిపూర్ణము చేయబడిన ప్రేమ" యొక్క పునర్వీక్షణముగా కూడ పనిచేయును.

## పాఠము

"క్రీస్తునందు" నూతనముగా జన్మించిన శిశువులు ఏమి ఎరుగునో లేక ఎరుగ వలెనో (1 పేతురు 2:2, 3) దానిని గ్రహీతలు ఇంతకు ముందే ఎరిగిన వేదాంతములు, నైతికతలు మరియు అభ్యాసములను బట్టి ఆలోచించవచ్చును. బహుశా, క్రైస్తవులు కాక ముందు "మనమెక్కడ నుండి వచ్చాము" అను విషయముల ప్రకారము మనము తెలిసికొను స్థాయిలు ఉంటాయి (1 కొరింథీ. 3:1, 2). దేవుని రాజ్యమును గూర్చి సూచనలు పొందిన ధర్మశాస్త్రోపదేశకుల యొక్క ప్రయోజన మును యేసు సూచించి నాడు (మత్తయి 13:52). క్రొత్తనిబంధన యొక్క విశ్వాస క్రమములో ప్రవేశించుట కొరకు దేవుని రాజ్యమును, కుమారత్వమును అర్థము చేసికొనవలెను. లోక రాజ్యము నందలి పాపులు, వారి మారుమనస్సునందు, వారి మనస్సులలో మార్పు రాక ముందు అతడు/ ఆమె నూతన నిబంధనను ఎరుగవలెను. భూమిమీద పరిపక్వత చెందిన వారిలో రెండు రకాల ప్రజలు మాత్రమే ఉన్నారు; వారు చట్టమును అభ్యసించు వారు మరియు చట్టమును అతిక్ర మించువారు (లూకా 13:5). చట్టమును అతిక్రమిం చువారు, మార్పు చెంది దేవుని నూతన నిబంధనను అంగీకరించవలసిన అవసరం ఉన్నది (హెబ్రీ. 8:10-12). బాప్తిస్మమునందు దేవుని ద్వారా వారి మనస్సులు, హృదయ ములు, మనస్సాక్షులు "శుద్ధిచేయబడుటకు" సిద్ధపడక ముందు ఇది సంభవింపవలెను (అపొ. కార్య 22:16; కొలొస్స. 2:11-14).

రెండు గ్రీకు మాటలైన oida, ginosko యొక్క యోహాను ఉపయోగములో అతని ఉద్దేశము, కొన్ని ప్రత్యేక ఆత్మీయ బోధలు మరియు ఈ బోధలను మన మనస్సులు, హృదయము లలో పనిచేయు భాగములుగా చేయుట క్రైస్తవులు ఎరిగి (oida) నట్లయితే, మనము తెలిసి కొనుటకు (ginosko) సిద్ధముగా ఉన్నాము, అనగా, ఇతర ఆత్మీయ వైఖరులను నేర్చుకొని అభివృద్ధి చేసికొనుట అని 1 యోహాను 2:28, 29 చూడండి. క్రిందివ్వబడినది, గతపాఠము నుండి గ్రహీతల ద్వారా ఎరుగబడిన (oida) కొన్ని విషయముల యొక్క పరిశీలన. మనము ఇతర ఆత్మీయ లక్షణములను అభివృద్ధి పరచుకొనగలిగినట్లయితే, ఇవి క్రైస్తవులు ఎరుగ (ginosko) వలసిన వేదాంతములు మరియు నైతికతలు.

- దేవుని పిల్లలుగా గుర్తింపు పొందిన విశ్వాసులైన క్రైస్తవులందరికీ, యేసు తిరిగి వచ్చినప్పుడు యేసు శరీరములాంటి ఆత్మీయ శరీరమును పొందుతామని తెలుసు. ఇది మన విశ్వాసమునందు ఒక భాగము 3:2.
- యేసు మన పాపములను తీసివేసినందున మనము దేవునితో సమాధానము కలిగి ఉన్నాము. 3:5. మనలో ఏది భంగపరచబడుతుందో తెలిసికొనుటకు మనలను మనము పరీక్షించుకొను చుండగా మనము సమాధానముతో ఉంటాము (రోమా 5:1; 2 కొరింథీ. 13:5).
- మన సహోదరులపట్ల కోపము స్థానములో మనము ప్రేమను ఉంచుతాము, కాబట్టి, మనము ఆత్మీయముగా సజీవముగా ఉంటాము అనగా మనము దేవునితో సహవాసమును ఆనంది స్తాము 3:14.
- యోహాను పత్రిక యొక్క ఉద్దేశమును మనమంగీకరిస్తాము, కాబట్టి, మన భౌతిక మరణము తరువాత మన "ఆత్మలు" నిరంతరం జీవిస్తాయని మనకుతెలుసు 5:13.
- "దేవుని చిత్త ప్రకారము" మనము ప్రార్థించే ప్రార్థనలను దేవుడు విని, అర్థము చేసికొని ప్రతిస్పంది స్తాడని మనకు తెలుసు. 5:15.
- మనము దేవునికి సంబంధించిన వారమని మన బంధువులు,స్నేహితులు ఇంకా లోకరాజ్యము నందుండి "దుష్టునియందున్నారని" మనకు తెలుసు 5:19.

పైన చెప్పిన వాక్యములకు మరియు సంగ్రహమునకు సంబంధించి దయచేసి గత పాఠమును పరిశీలించండి. యోహానువాడిన గ్రీకు మాట "ginosko" యొక్క ధ్యానము కొరకు ఇది మన మనస్సులను సిద్ధపరుస్తుంది. పైన చెప్పిన జాబితాలో గ్రహీతలకు ఏమి తెలుసో ఆ మిశ్రమము ప్రస్తుతము క్రైస్తవులకు అందించబడిన సమాచారము. ఈ మిశ్రమ దృశ్యము మన హృదయములు, మనస్సులలో ఉన్నది కాబట్టి, మనము ప్రేమను నేర్చుకొంటాము. మనము ప్రేమను ఎరుగ (ginosko) గలము. మనము ఇంతకు ముందే ఎరిగిన (oida) మిశ్రమ దృశ్యము, మన మనస్సాక్షులను నియమములో ఉంచుతుంది మరియు మన "లోక దృక్పథమును" మలుస్తుంది. మనము ఇంతకు ముందే ఎరిగినవి, మన తండ్రియైన దేవునితో, మన ప్రభువైన యేసుక్రీస్తుతో, మన సహవాసియైన పరిశుద్ధాత్మునితో కలిసి పని చేయునట్లు చేస్తాయి మరియు మనము చూచునట్లు నమూనాలు రూపొందిస్తాయి. "భక్తి" అనగా అర్థమిదే (2 పేతురు 1:3). పైన చెప్పిన జాబితా యొక్క మిశ్రమమును క్రైస్తవులు అంతర్గతము చేసికొన్నారు; అది మన విశ్వాసము. మనము మన విశ్వాసమునకు విధేయులము (రోమా 1:5; 16:25-27). తత్ఫలితముగా, క్రైస్తవులు, ఇతర క్రైస్తవులతో మన సంబంధ ములో నీతిని అభ్యసిస్తాము. మనకు "తెలిసినదానినిబట్టి, ఈ మూల బోధలనుండి మనము కదులుతాము. హెబ్రీ. 6:1-3లో దీనిని గురించే హెబ్రీ గ్రంథకర్త మాట్లాడినాడు.

మనమెరిగిన ఈ మిశ్రమ దృశ్యము మన సహోదరుల విశ్వాసము కూడ. మన మెరిగిన మూల సిద్ధాంతములు మరియు నైతికతలను బట్టి మనము వారిని లోతుగా ప్రేమింప సమర్థులము (1 పేతురు 1:22, 23). యోహాను తన పత్రికలలో "ప్రేమ" అని తర్జుమా చేయబడిన దానికి "అగాపే" అను గ్రీకు మాటను వాడినాడు. మనము ప్రేమ అగునట్లు, వ్యాయామముగా మన సహోదరులను ప్రేమించుట అభ్యసించ వలెనని దేవుడు మనకు అజ్ఞాపించినాడు. క్రైస్తవులలో ప్రేమను సంపూర్ణము చేయుటకు ఇది దైవిక సూత్రము. "ప్రేమ పరిపూర్ణము చేయబడుట' అనగా ప్రేమను (అగాపే) మనము మన హృదయములలో అంతర్గతము చేయవలెను. ప్రేమ క్రైస్తవుల యొక్క గుర్తింపు చిహ్నము. దేవుడు ప్రేమా స్వరూపి, కాబట్టి దేవస్వభావమైన ఆయన వైఖరిని మనమెరిగి అభివృద్ధిపరచుకొనవలెను (2 పేతురు 1:3).

యేసు సిలువ మరణము వరకు తన తండ్రికి విధేయుడై, తన తండ్రి చిత్తమును నెరవేర్చినపుడు లోకమునకు ఈ ప్రేమ (అగాపే) అను పదమును వివరించినాడు (యోహాను 12:23-28; 1 యోహాను 3:16). ప్రేమ దైవిక జీవితము యొక్క మూలకము (1 యోహాను 4:7, 8). మనము ఆత్మను అనుసరించుట వలన క్రైస్తవులలో అభివృద్ధి చెందిన ఆత్మ ఫలము యొక్క మూలకమది (గలతీ. 5:22; రోమా 8:4, 9, 28). మనము దేవుని సహవాసమునందు జీవిస్తాము. ఆయన పరిశుద్ధాత్మ మనలను పరిశుద్ధపరచుటలో నడిపిస్తాడు. క్రైస్తవులు ప్రేమాస్వరూపులవుతారు (1 యోహాను 5:1-4). క్రైస్తవులు అభివృద్ధి పరచుకొనవలసిన యోగ్యమైన ప్రేమ ఇది (1 యోహాను 4:16). లోకమునందలి పాపులందరి యొక్క రక్షణ కొరకు యేసు మరణమునందు బయలు పరచబడిన దేవుని ప్రేమను గూర్చి అపొస్తలుడైన పౌలు తీవ్ర భావోద్వేగమునకు గురి అయినాడు. మానవ జాతి యొక్క జీవనియమముగా యేసు జీవితముఉన్నందుకు ఆయన మరి ఎక్కువ ఉత్తేజితుడైనాడు. యేసు జీవితము క్రైస్తవుల జీవితమునకు వెలుగైయున్నది (యోహాను 1:3, 4). మనము జీవ నియమము ఎరుగుదుము గనుక మనము రక్షింపబడియున్నాము. ప్రకృతి ధర్మమువలెనే, ఈ నియమము, మనము ఎదుగుటకు మరియు దేవుని కొరకు ఫలములు ఫలించుట కొరకు ఎలా సృజింపబడినామో వివరిస్తుంది (లూకా 3:9; 13:6-9; యోహాను 15:1-8). "తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుగునట్లు... వారు తన కుమారునితో సారూప్యముగలవారవుట" మన సంభవీయత (రోమా 8:29).

> *అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింక పాపులమైయుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను. కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా, ఉగ్రత నుండి రక్షింపబడుదుము. ఏలయనగా, శత్రువులమైయుండగా, ఆయన కుమారుని మరణము ద్వారా మనము దేవునితో సమాధాన పరచబడినయెడలసమాధాన పరచబడినవారమై, ఆయన జీవించుట చేత మరి నిశ్చయముగా రక్షింపబడుదుము.* *రోమా 5:8-10*

యేసు తన తండ్రి యొక్క నిజమైన మనస్సు, హృదయము యొక్క జ్ఞానముతో "ఆదాము నందు" భూమిమీద జీవించినాడు (యోహాను 5:19). "లోకరాజ్యమునందలి ప్రజలయొక్క ఆయన దృక్పథము దేవుని చిత్తమును పోలియున్నది (యోహాను 6:37-40). కాబట్టి రాజుగా యేసు చేసిన, చేస్తున్న పని "నశించిన దానిని వెదకి రక్షించుట" (లూకా 19:10). దేవుడు "ఎవరూ నశింప ఇచ్చయించుట లేదు" (2 పేతురు 3:9). యేసు పనినికొనసా గించవలెనని-క్రైస్తవులందరూ ఆజ్ఞాపింపబడినారు (మత్తయి 21:43; 28:16-20; లూకా 9:59-62). యేసు మనరాజుగా ఆయనతో దేవుని సేవించుటకు క్రైస్తవుల నడవడికలో దేవుని ప్రేమఅవసరమైయున్నది (1 పేతురు 3:13-15; 1 యోహాను 4:16-18). సువార్తీకరణ అభ్యాసము సువార్తికుని హృదయమునందు ప్రేమను కోరుతుంది. క్రైస్తవులు, అతడు/ఆమె ఈ యోగ్యతను లేక ప్రేమ యొక్క బలమును కలిగిలేనట్లు కనుగొనబడినప్పుడు, వారు ప్రేమా స్వరూపులగునట్లు ఎవరో ఒకరిని ప్రేమించుట అభ్యసించమని అతనికి/ఆమెకు దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు.

> *మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చువారమైతిమా దేవుని పిల్లలను ప్రేమించుచున్నామని దాని వలననే యెరుగుదుము* *1 యోహాను 5:2*

*మన యెడల దేవునికి ఉన్న ప్రేమను మన మెరిగినవారమై దాని నమ్ముకొనియున్నాము*

*1 యోహాను 4:16*

*ప్రేమలో భయముండదు; అంతేకాదు; పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్ళగొట్టును; భయము దండనతో కూడినది; భయపడువాడు ప్రేమయందు పరిపూర్ణము చేయబడిన వాడు కాడు. ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించు చున్నాము. ఎవడైనను నేను దేవుని ప్రేమించుచున్నానని చెప్పి, తన సహోదరుని ద్వేషించిన యెడల అతడు అబద్ధికుడగును; తాను చూచిన తన సహోదరుని ప్రేమింపని వాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు.*

*1 యోహాను 4:18-20*

వృద్ధి, వృద్ధిని పెంపొందిస్తుంది (2 కొరింథీ. 3:18). యోహాను పత్రికయొక్క విద్యార్థి ద్వారా మనము, “మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మన కెట్టి ప్రేమ ననుగ్రహించెనో చూడుడి”ని గూర్చి సత్యము వినవచ్చును (1 యోహాను 3:1). మనము విని మన విశ్వాసమును, విధేయతను అభివృద్ధిపరచుకొనిన తరువాత క్రైస్తవులముగా మన మీద దేవుడు చూపించిన (అగాపే) ప్రేమను మనము తెలిసికొన గలము. తనను మరియు సహోదరులను క్రియల ద్వారా ప్రేమించమను దేవుని ఆజ్ఞకు విధేయత చూపుట ద్వారా మనము ప్రేమను ఎరుగగలము (1 యోహాను 3:18; 4:16; 5:2). “ఇందువలన మనము సత్యసంబంధులమని యెరుగుదము... ఆయన యెదుట మన హృదయములను సమ్మతి పరచుకొందము” 1 యోహాను 3:19-20. మనము మనతోను, దేవునితోను సమాధానస్థితికి ఎలా వచ్చితిమో, అదే మనము సత్యసంబంధుల మని యెరుగుట. మనము ప్రేమను అభ్యసించనంతవరకు యోహాను తన రెండవ పత్రికలో అనేక సార్లు చెప్పినట్లుగా మనలో సత్యము కలిగి ఉండము.

యోహాను పత్రిక యొక్క గ్రహీతలు ఇంతకు ముందే ఏమి ఎరిగియున్నారో, పైన చెప్పిన మిశ్రమ చిత్రమునందు బయలుపరచబడిన ప్రధాన సూత్రములతో ఆత్మీయ ఎదుగుదల ప్రారంభ మవుతుంది. ఈ విశ్వాస స్థాయినుండి **అగాపే**, ప్రేమను నేర్చుకొను విధములో క్రైస్తవులుంటారు. మన సహోదరులను ప్రేమించుట కొంత అభ్యసించిన తరువాత మనము ప్రేమా స్వరూపుల మవుతాము. “దేవుని ప్రేమ మనలో నిజముగా పరిపూర్ణము చేయబడినది”అను మాటతో దేవుని సొంత పరిశుద్ధాత్మ మనకు ఈ సత్యమును ఇచ్చినట్లు తెలిసికొనుటకు సిద్ధముగా ఉన్నాము (1 యోహాను 4:6). “ఆయన మనయందు నిలిచియున్నాడని ఆయన మనకనుగ్రహించిన ఆత్మ మూల ముగా తెలిసికొనుచున్నాము” 1 యోహాను 3:24. యోహాను ఈ ప్రకటనను అప్పుడు తన ప్రియులకు ఇప్పుడు మన కొరకు చేసియున్నాడు; మనము దేవుని సంబంధులము; దేవుని **ఎరిగినవాడు** మనమాట వినును, దేవుని సంబంధికానివాడు మనమాట వినడు. ఇందువలన మనము సత్యస్వరూపమైన ఆత్మ యేదో, భ్రమపరచు ఆత్మయేదో **తెలిసికొను** (ginoskomen) చున్నాము (యోహాను 4:6). మనము తెలిసికొనుటలో ఈ స్థాయికి వచ్చిన తరువాత, మనలను **ప్రేమించని** వారిని ప్రేమించమను దేవుని ఆజ్ఞను అంగీకరించుటకు మనము సిద్ధపడతాము. యోహాను తన మూడవ పత్రికలో వివరించిన యేసు సువార్తీకరణ జట్టులో చేరుటకు మనము సిద్ధముగా ఉంటాము. మనము ఎదుగుతూ ఉన్నట్లయితే, మనము శత్రువును ప్రేమించుటలో పరిశోధనలు చేస్తాము మరియు యేసుక్రీస్తు ప్రేమను ఎరుగుతాము. దయచేసి ఎఫెసీ. 3:14-21 చదవండి.

వేదాంతశాస్త్రములో “సత్వవిచారము” (ఉనికిని గురించి తెలుపు శాస్త్రము)అని పిలువబడు ఒక శాఖ కలదు. గూగుల్ ద్వారా వికిపీడియా ప్రకారము, “ఏ తత్వములు ఉనికి కలిగియున్నవి లేక ఉనికి కలిగి ఉంటాయని చెప్పబడినవి అను వాటికి సంబం ధించిన ప్రశ్నలతో సత్వవిచారము వ్యవహరిస్తుంది.” మరో విధముగా, సత్వవిచారము బడికి వెళ్ళక ముందు చంటి బిడ్డలు అడుగు ప్రశ్నవలె “అదేమిటి?” అను ప్రశ్నతో వ్యవహరిస్తుంది. “మమ్మి అదేమిటి?” “అది పక్షి, అది కుక్క; అది సాలెపురుగుదానిని ముట్టుకొనవద్దు.” పిల్లలు “తెలిసికొనవలెనని” ఒక సహజ అవసరత కలిగి ఉన్నట్లు కనిపిస్తుంది, ప్రతి “జీవరాసి”కి ప్రాతినిద్యము వహించునట్లు ప్రత్యేకముగా ధ్వనించు అవకాశమును దేవుడు ఆదామునకు ఇచ్చియున్నాడు (ఆది. 2:19, 20). “అదేమిటి” అను ప్రశ్నలకు ఆదాము తన పిల్లలకు జవాబులిస్తుండేవాడు ఆ మాట దేవుని సహాయముతో అనేక భాషలుగా వర్థిల్లినది (ఆది. 11:1-9). అయితే, పిల్లలు, పక్షి, సాలీడు లేక కుక్క అను శబ్దములను వినుటతో మాత్రమే తృప్తి చేందలేదు. వారు ఒక జంతువును లేక వేల కొలది వస్తువులనుచూచిన తరువాత, “అదేమిటో” తెలిసికొని వారి చిన్నచేతులతో దానిని ముట్టుకోవాలని కోరుకున్నారు; ఎందుకు? “ముట్టుట, చూచుట, రుచి చూచుట, వాసన చూచుట మరియు వినుట” అను కూలముగా నేర్చుకొను స్థాయిలో మరొక దశ. వారు తమ పంచ జ్ఞానేంద్రియముల వ్యాయామ ఫలితముగా వారి జ్ఞాపక శక్తిలో భద్రపరచుకొను సామర్థ్యము కలిగిఉన్నారు. మనము నిజముగా “భయంకరముగా, ఆశ్చర్యముగా” సృజింపబడినాము (కీర్తన 139:14).

తెలివి యొక్క స్వభావము, దృష్టి పథముతో సంబంధమున్న జ్ఞానశాస్త్రపు శాఖ తత్వశాస్త్రము. వికిపీడియా ప్రకారము, **తెలిసికొనదగిన,** జ్ఞానమనగానేమి; దానిని ఎలా పొందగలము, ఇవ్వబడిన అంశము లేక తత్వము యొక్క సాధ్యమగు విస్తరణను గూర్చి అది ప్రశ్నిస్తుంది. కుక్కను కుక్కని మనమెలా తెలిసికొనగలము అనుదానిని గూర్చి మనమిప్పుడు మాట్లాడుదాము. ప్రభువు ప్రతి జీవిలోను “తెలిసికొను అవసరత” ను మరియు తెలిసికొను సామర్థ్యమును కూడ సృష్టించియున్నాడు. పిల్లలు తెలిసికో (ginosko) వాలనుకొంటారు కాబట్టి “అదేమిటి?” అని వారడుగుతారు. ఈసారి ఈ నాలుగు కాళ్ళజంతువు తోక ఊపుకొంటూ కనిపించినప్పుడు పిల్ల, పిల్లవాడు అమ్మా కుక్క!

అని ఆశ్చర్యముతో చూపిస్తారు. ఆమె అన్న ఆమెను గేళి చేస్తూ "నీకెలా తెలుసు?" అని అడుగుతాడు. ఆమె "నాకు తెలుసు (oida) అని జవాబిస్తుంది.

దేవుడు సృజించిన ప్రాణులలో ఒక దానిని మన సొంత భాషలో గుర్తించుటకు, "గూగుల్‌లో" ఒక మాటను తీసికొని "అదేమిట"ని శోధించుట ద్వారా తెలిసికొన వలెనన్న మన అవసరతను వెంటనే తృప్తిపరచుకొనవచ్చును. "అదేమిటి"? అను మన ప్రత్యేక ఆకారములను సరిగా పరీక్షించుటకు మనము అనుమతింపబడినట్లయితే, అదేమిటో మనము తెలిసికొన (oida) వచ్చును.

ఈ పాఠమునందు, ఈ నేర్చుకొను సూత్రములను యోహాను మన అంతరంగ పురుషునికి ఎలా అన్వయించినాడో మనము అధ్యయనము చేసియున్నాము(2 కొరింథీ. 4:16). మన భౌతిక ఇంద్రియములతో మనమెరుగని విషయములను గూర్చి "అదేమిటి" అను ప్రశ్నలను మనము చదివియున్నాము. "అది మనమెలా కలిగి యున్నామో?" మనము నేర్చుకొనియున్నాము. రెండు ప్రశ్నలతో యోహాను మనకు సహాయము చేసియున్నాడు. ఉదాహరణకు, పండ్రెండు సంవత్సరముల పిల్ల, పిల్లవాడు తమ తలిదండ్రులను "దేవుడున్నాడని నేనెలా తెలిసికొనగలను?" అని అడుగవచ్చును. యోహాను జవాబు; "మనమాయన ఆజ్ఞలను గైకొనినయెడల, దీనివలననే ఆయనను ఎరిగియున్నామని తెలిసికొందుము" 1 యోహాను 2:3.

యోహాను మొదటి పత్రిక యొక్క మన అధ్యయనము దీని ద్వారా సంపూర్తి అవుతుంది. అతని మొదటి పత్రిక యొక్క సందర్భములో మనమతని రెండవ పత్రికను అర్థము చెసికొనవలెను. తరువాత పాఠములో మనము ఈ సంబంధము కలుపు కొందుము మరియు "నశించిన దానిని వెదకి రక్షించు" మన రాజు పనిలో క్రైస్తవులు ఎలా భాగమయ్యారో, అప్పుడు యోహాను మాదిరిని ధ్యానించుదుము. ఇది ఈ పుస్తకములో చివరి భాగమయిన మూడవ యోహాను అధ్యయనమవుతుంది.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. క్రైస్తవ విశ్వాసము యొక్క ప్రధాన తత్వములుగా యోహాను ఏమి తెలియ జేసినాడు? ఈ జాబితాలో కృపాకారకము ఎలా ఉంటుంది? ఈ ప్రధాన తత్వముల యొక్క ఆచరణ సంబంధములను గూర్చి ఒక సంక్షేప పరిచ్ఛేదము వ్రాయుము.
2. భక్తి యొక్క అర్థమేమి? భక్తినందు విశ్వాసమెలా పనిజేస్తుంది? భక్తి యొక్క చర్చనందు "లోక దృక్పథపు" కారకము యొక్క ఉద్దేశమెలా ఉంటుంది?
3. ప్రేమను ఎరుగుట ప్రేమను గూర్చి తెలిసికొనుట మధ్య వ్యత్యాసమును వివరిం చుము. ప్రేమించమను దేవుని ఆజ్ఞ నీ జవాబులోనికి ఎలా ప్రవేశిస్తుంది? దేవుని ప్రేమ క్రైస్తవులలో ప్రేమను ఎలా పురికొల్పుతుంది? పురికొల్పుటలో వివిధ స్థాయిలను తెలుపుము. 1 కొరింథీ. 13:13 లోని అపొస్తలుల ప్రకటనను ఈ పాఠ ములోని ధ్యానము ఎలా వివరిస్తుంది?
4. యోహాను పత్రికలు చదువుటకు సత్వవిచార శాస్త్రము, మరియు విజ్ఞాన శాస్త్రము ఎలా సంబంధించి ఉన్నవి? నిన్నెవరైనా "ప్రేమనగా ఏమిటి?" అని అడిగి నట్లయితే, ఈ రెండింటిలో ఏది ఆ ప్రశ్నకు సంబంధించి ఉంటుంది? "నీకు ప్రేమ ఉందని నీకెలా తెలుసు?" అని నిన్నెవరైనా అడిగినట్లయితే, ఈ రెండింటి లో ఏది ఆ ప్రశ్నకు సంబంధించి ఉంటుంది?